RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 165 బుధవారం, ఏప్రిల్ 16 2025 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600




## ఇందిరమ్మ లబ్ధిదారులకు
# శుభవార్త

- తొలి విడతలో 12 మందికి చెక్కుల పంపిణీ

**హైదరాబాద్,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో అడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం 12 మంది లబ్ధిదారులకు లాంఛనంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 20.19 కోట్లను 2,019 మంది లబ్ధిదారులకు విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదటి విడతలో 70,122 ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, ఇందులో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న 2,019 మందికి ఈ నిధులను అందించింది. ఇప్పటివరకు 13,500 ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్నాయి. ఈ పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు అనే కలను సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని తెలిపారు. బేస్‌మెంట్, గోడలు లేదా శ్లాబ్ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు అధికారుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మీరే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే, డబ్బులు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ వినూత్న విధానం లబ్ధిదారులకు సమయం ఆదా చేయడమే కాక, నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేస్తుందని అంటున్నారు. ఇళ్ల నిర్మాణం విషయంలో కొన్ని మార్గదర్శకాలను కూడా మంత్రి వివరించారు. లబ్ధిదారులు కనీసం 400 చదరపు అడుగులు, గరిష్టంగా 600 చదరపు అడుగుల లోపు ఇంటిని నిర్మించుకోవాలి. ఇది లబ్ధిదారులకు సౌకర్యవంతమైన, సమర్థవంతమైన గృహాలను అందించడంలో సహాయపడుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లక్షలాది కుటుంబాలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తోంది. ఈ పథకం రాష్ట్రంలో గృహ నిర్మాణ రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తుందని, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అంతా ఆశిస్తున్నారు

## కులమతాలతో
# చిచ్చు పెట్టే యత్నాలు

- వైకాపా కుయుక్తులను ఇప్పటికే గుర్తించాం
- అందరూ అప్రమత్తంగా ఉండి ఎండగట్టాలి
- మంత్రులకు వివరించిన సిఎం చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ):** ఆంధ్రప్రదేశ్‌లో కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేం దుకు వైసీపీ కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల, తిరుమల గోశాల, వక్ఫ్ బిల్లు వంటి అంశాలపై వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలంతా ఒకదాని వెంట మరొకటిగా సమస్యలను తీసుకువచ్చి ఏపీ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహించారు.

వివరాలు 2లో

## రాష్ట్రంలో ఇచ్చిన హామీలు
# నెరవేరుస్తున్నాం

- అనేక కార్యక్రమాలు అమలుచేసి చూపాం
- సిఎల్‌పి సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పథకాలను హృదయ పూర్వక ంగా స్వాగతిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం కోసం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాల గురించి వివరించారు. 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంట ర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, 8 వేల కోట్లతో యువ తకు అవకాశాలు, సన్న ధాన్యంపై రూ.500 బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొస్తున్నాయని అన్నారు. సంక్షేమం ఒక ఎత్తైతే, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాలు మరో ఎత్తని ఆయన పేర్కొన్నారు. 'ఎస్సీ వర్గీకరణ,

వివరాలు 2లో

## ప్రజలకు వాతావరణశాఖ
# తీపి కబురు

- ఈ యేడు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి





## నేషనల్ హెరాల్డ్ కేసులో
# ఇడి ఛార్జ్‌షీట్

- ఛార్జ్‌షీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** 'నేషనల్ హెరాల్డ్' మనీ లాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో

వివరాలు 2లో

## ప్రభుత్వాన్ని కూలుస్తామంటే
# ఊరుకోం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ హెచ్చరిక



**హైదరాబాద్,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ):** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోం అని.. ఇక్కడ ఎవరూ చేతులు కట్టుకుని కూర్చోలేదంటూ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు హెచ్చరించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అవినీతి చేసిందో.. ఎంత దోచుకుందో.. కాంట్రాక్టర్ల పేరుతో తెలంగాణ జనం సొమ్మును ఏ విధంగా లూటీ చేసిందో అనటానికి.. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనం అంటూ దుమ్మెత్తిపోశారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్

## 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో
# రాహుల్ పర్యటన



**హైదరాబాద్:** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రెండు రోజుల పర్యటన ని మిత్తం హైదరాబాద్ రానున్నారు. ఈనెల 25, 26తేదీల్లో హైదరా బాద్ వేదికగా జరుగనున్న భారత్ సమ్మిట్‌లో ఆయన పాల్గొనున్నారు. 25న రాహుల్ హైదరాబాద్ వస్తు న్నారు. హైటెక్స్ లోని హెచ్ఐసిసి వేదికగా జరగనున్న ఈసమ్మి ట్‌లో ఆయన పాల్గొనున్నారు. ఆ క్రమంలో 25న రాహుల్ హైదరాబాద్ చేరుకుంటారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు 100 దేశాల నుంచి దాదాపు 500 మంది ప్రముఖులు హాజరు అవుతున్నారు. అందుకు సంబంధిం చిన లోగో తో పాటు థీమ్‌ను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతోపా టు ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు సోమవారం ఆ విష్కరించిన విషయం తెలిసిందే. అలాగే ఈ సదస్సుకు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైంకర్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో పా టు ఎంపి రాహుల్ గాంధీ ముఖ్య అతిథులుగా హాజరకానున్నారు. కాంగ్రెస్ నేతలు శ్యామ్ పి ట్రోడా, సల్మాన్ ఖుర్షీద్, కెసి వేణుగోపాల్, మీ నాక్షి నటరాజన్ సదస్సులో పాల్గొనున్నారు.

## రాబోయేది బీఆర్ఎస్
# 3.ం వెర్షన్ : ఎమ్మెల్సీ కవిత



**నిజామాబాద్ జిల్లా :** నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రజతో త్సవ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు 8ం8= జీరో అయ్యి ందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పైసా ఇవ్వలేదని విమర్శించారు. పసుపు బోర్డుకు కూడా పైసా ఇవ్వలేదని ఆరోపించారు. ఎంపీ అరవింద్ ఇందూరు బిడ్డనే అయితే.. పసుపు బోర్డుకు చట్టబద్ధత తేవాలని డిమాండ్ చేశారు. అన్ని బోర్డులకు పార్లమెంట్ చట్టం చేస్తే.. పసుపు బోర్డ్ గెజిట్ ద్వారా ప్రకటించా రన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కూడబలుక్కొని దోచుకుం టున్నాయన్నారు.60 లక్షల మంది ఉన్న పెద్ద కుటుంబం బీఆర్ఎస్ అన్నారు. పార్టీ ప్రారంభ మైన ప్రతి ఉద్యమం లక్ష్యం చేరుకోవడం కష్టమన్నారు. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కేసీఆర్‌ను ప్రశంసించారని గుర్తు చేశారు. ఉద్య మంలో అనేక సంక్లిష్టమైన పరిస్థితులను చూశా నని.. కేసీఆర్ దీక్ష చేయొద్దని చాలా మంది కన్నీళ్లు పెట్టుకున్నారన్నారు. కేసీఆర్ బక్క మనిషే అయినా.. మొండి మనిషి అన్నారు.

వివరాలు 2లో

## ఘనంగా డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు



**నేరేడుచర్ల:( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**నేరేడుచర్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు,మున్సిపల్ మాజీ చైర్మన్ జయ బాబు,మాజీ ఎంపీపి చెన్నబోయిన సైదులు,గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ,పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు,రాపోల్ నవీన్,ఇనుపాల పిచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ పల్లె పంగు నాగరాజు,కంపసాటి అంజయ్య,మల్గిరెడ్డి రామిరెడ్డి, కంపసాటి ఉపేందర్,ఇంజమూరి రాజేష్,చిట్యాల శీను,లావుడి శీను నాయక్,జింకల భాస్కర్, పోలగాని భరత కుమార్, హుస్సేన్, బుడిగె సతీష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కమిటీ పుల్ల అశోక్ ఆధ్వర్యంలో గ్రామ సర్వే



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని దేవన్నపేట గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో భాగంగా మండల కమిటీ సభ్యుడు పుల్ల అశోక్ మాట్లాడుతూగ్రామంలో సర్వే ద్వారా వివిధ సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా, మురికి కాలువలు శుభ్రం చేయక పోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి అని అన్నారు. వీధిలైట్లు 24 గంటల పాటు వెలుగుతూ విద్యుత్ వ్యర్థం అవుతోంది. వృద్ధులకు పెన్షన్లు అందడం లేదు. మున్సిపాలిటీ అధికారులు దోమల మందు పిచికారీ చేయక పోవడం వల్ల దోమల విపత్తు ఏర్పడుతోంది. ప్రతి మహిళకు నెలకు రూ.2500 అందిస్తామని తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, అది నెరవేరలేదు. ఈ సమస్యలపై దేవన్నపేట గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరియు ఉమ్మడి స్మశానవాటిక లేదు ఇందిరమ్మ కాలనీలో సైడ్ కాలువ లేదు కోతుల సమస్య విపరీతంగా ఉంది ఎస్సీ కమ్యూనిటీ హాల్ సాంక్షన్ అయ్యి 5 సంవత్సరాలు కావస్తుంది కానీ ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం చేయడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల సమస్యలను పట్టించుకోవాలని ఆయన కోరారు. ఈ సర్వేలో పార్టీ కార్యకర్తలు మండల కమిటీ సభ్యులు నాంపల్లి మౌనిక మాలోతు లలిత, సందెల రాజు చుంచు రవీందర్ సందెల చిన్ని, వెంకటయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టోల్ గేట్ విషయంలో జోక్యం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ కు సిపిఐ బహిరంగ విజ్ఞప్తి విజ్ఞప్తి**



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**టోల్గేట్ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ చిల్లేపల్లి వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో అలాగే సిపిఐ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన సందర్భంగా టోల్గేట్ సంబంధించిన యాజమాన్యం వారు స్థానిక వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పత్రికా విలేకరుల సాక్షిగా గరిడేపల్లి నేరేడుచర్ల పాలక వీడు సబ్ ఇన్స్పెక్టర్ల సాక్షిగా అఖిలపక్షం నాయకుల ముందు ఒప్పుకొని ఆ మర్నాడు ప్లేట్ ఫిరాయించిన యాజమాన్యం వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంటి వద్ద నుంచి టోల్గేట్ వరకు 60 కిలోమీటర్ల వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని సాక్షాత్తు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పార్లమెంట్లో ప్రకటించినప్పటికీ అందుకు సంబంధించిన జీవో విడుదల చేయకపోవడం విస్మయం కలిగిస్తోందని జిల్లాకు.రాష్ట్రానికి చెందిన బిజెపి నేతలు తమ పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు... ఎంపీలపై ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో టోల్గేట్ నిర్వహించిన మాదిరిగానే ఇప్పుడు కూడా 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని టోల్గేట్ దగ్గర ఉండాల్సిన అన్ని రకాల సౌకర్యాలు త్రో వెహికల్స్ అంబులెన్స్ రెస్ట్ రూములు వాష్ రూమ్ ల తో పాటు పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి సత్తుపల్లి నియోజకవర్గ సమస్యలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 15:**హైదరాబాద్-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, సత్తుపల్లి మండలం- కిష్టారం గ్రామంలోని సైలో బంకర్ సమస్యల గురించి, డి.ఎం.ఎఫ్.టి(DMFT) నిధులు గురించి సీఎం రేవంత్ రెడ్డి కి వివరించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ..అనంతరం సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతాను అని తెలిపారు

## మండూరి జానకి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కండక్టర్ సత్తుపల్లి డిపో దాతృత్వం



**కల్లూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 15:**వేసవిలోప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందికి స్వాంతన కల్పించాలి అనే సంకల్పంతో వడదెబ్బ నుండి ఉపశమనం కొరకు ఖమ్మం జిల్లా కల్లూరు బస్టాండ్ లో మంగళవారం రోజు అందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు సత్తుపల్లి డిపో ఆర్టీసీ కండక్టర్ మండూరి జానకి ... టీం సత్తుపల్లి తరపున ప్రయాణికుల తరపున మండూరి జానకి కి మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో అమల్లోకి నూతన భూభారతి చట్టం

**నూతన చట్టంపై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించాలి**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూ భారతి చట్టం జిల్లాలో అమల్లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళ వారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాల పై జిల్లాలోని తహశీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన చట్టం లో కల్పించిన హక్కులు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాల క్రమ బద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ నారాయణ, రాథోడ్ రమేష్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం గెజిటెడ్ ప్రతులు, జీవో నెంబర్ పత్రాలు ప్రతి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వద్ద తప్పని సరిగా ఉండాలన్నారు. ఈనెల 17వ తేదీ నుండి ప్రతి మండలంలో అమలు లోకి వచ్చిన భూ భారతి చట్టానికి సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో ఒకే రోజు రెండు మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే సదస్సులకు స్థానిక ఎమ్మెల్యే తో పాటు భూమి హక్కులకు సంబంధించి అవగాహన ఉన్న వ్యక్తులను, మీసేవ కేంద్రాల ఆపరేటర్లను సదస్సులకు ఆహ్వానించాలన్నారు. ప్రజలు రైతులకు అనువైన ప్రదేశంలో సదస్సును నిర్వహించాలన్నారు . తహసిల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. చట్టంలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా సదస్సు నిర్వహించాలన్నారు. ప్రజలు భూ సమస్యల పై వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేయాలన్నారు. ధరణి స్థానంలో వచ్చిన భూ భారతి చట్టం మార్గ దర్శకాలు తహసిల్దార్ల లాగిన్లకు వచ్చాయని అన్నారు. నూతన చట్టం మార్గదర్శకాల ప్రకారం చేయాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు దరఖాస్తులు అందించినట్లయితే వాటిని స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహశీల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భూ భారతి నూతన రెవెన్యూ చట్టం పై ప్రజలకు అవగాహణ కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో మంగళ వారం నిర్వహించిన భూ..భారతి నూతన రెవెన్యూ చట్టం పై తహసీల్దార్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యా రాణిలు పాల్గొని భూ భారతి నూతన రెవెన్యూ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించడమైనది.ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదిక నందు భూ భారతి పోర్టల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో భూభారతి చట్టం అమలు తీరు పై దిశ నిర్దేశాలని అమలుచేసే తీరును జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు వివిధ మండలాల తాసిల్దార్ల తో సమీక్ష నిర్వహించి ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూప కల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అంద చేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టాన్ని జిల్లాలోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని సంబందిత తహసీల్దార్లను ఆదేశించారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు జిల్లాలోని తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులచే విస్తృతంగా ప్రచారం చేయించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించ డమైనది. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఉమారాణి మరియు సంబంధిత మండలాల తాసిల్దారులు కలెక్టరేట్ సూపరెంటెంట్లు పాల్గొన్నారు.

# గంజాయి, హాశీష్ ఆయిల్ తో పట్టు బడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన హన్మకొండ పోలీసులు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ ఎస్. ఐ. పరుశురాములు, మంగళవారం రెడ్డి కాలనీ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మరియు ఒక్క ఆటో, బండితో ఉండి పోలీస్ వారిని చూసి పారి పోవుటకు ప్రయత్నం చేయగా పోలీసులు వారిని పట్టుకొని విచారించగా 1) కోటగిరి సాయి వినయ్ఏవినయ్ తండ్రి: శ్రీనివాస్ ఆర్/ఓ సుధానగర్, హన్మకొండ, ప్రస్తుతం రెడ్డి కాలనీ హన్మకొండ ఇతను 2023 సంవత్సరంలో తన స్నేహితుడు వరుణ్ తో ఆంధ్ర మారేడుమిల్లి టూర్ కి వెళ్లి గంజాయి తీసుకొని తిరిగి వస్తుండగా డొంకరాయి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపగా జైల్ లో లావుడియ రవీందర్ ఆర్/ ఓ ములుగు లో పరిచయం అయి తాను గంజాయి అమ్ముతుంటానని తన ఫోన్ నెంబర్ XXXXXXXXXX ఇచ్చినాడని, అలాగే గణేష్ నిమజ్జనం జరుగుతున్నపుడు గొడవ కాగా హన్మకొండ పోలీస్ స్టేషన్లో హత్యా యత్నం కేసు నమోదు కాగా ఖమ్మం సెంట్రల్ జైలుకు పంపగా అప్పుడు జైలులో హరి, కబీర్ సింగ్ అనే అతను పరిచయం అయి వీరు సాయి ఫోన్ నెంబర్ తీసుకున్నారు. అందజ 3 వారాల క్రితం హరి, సాయికి ఫోన్ చేసి, తన దగ్గర గంజాయి నుండి తీసిన ఆశిష్ ఆయిల్ ఉంది దీనిని సిగారెట్స్ కు పూసి త్రాగాలి కిక్కు బాగా ఉంటుంది అని చెప్పినాడు ఇది కిలో 12,50,000/- రూపాయలు ఉంటుందని చెప్పి, హరి అన్న రామూర్తి హాశీష్ ఆయిల్ ను వరంగల్ రైల్వే స్టేషన్ లో ఇచ్చి వెళ్ళగా సాయి ఇంట్లో పెట్టినాడు, 10 రోజుల క్రితం 2) లావుడియా రవీందర్, మరియు 3) గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటోలో ఒక్క లాగేజ్ బ్యాగును 12 కిలోల ఎండు గంజాయి తీసుకొని సాయికి ఇవ్వగా ఇంట్లో దాచి పెట్టినాడు. ఇందులో నుండి 2 కిలోల గంజాయి ని కుశాల్, హరీష్, జై సింహ, లకు అమ్మి, మిగతాది సాయి ఇంట్లో దాచి పెట్టినాడు. తర్వాత సాయి రవీందర్ కి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న ఆశిష్ ఆయిల్ ఉందని చెప్పి ఎవరికీ ఐన అమ్ముదామని చెప్పగా రవీందర్, గుగులోతు హరి సింగ్ రవీందర్ ఆటో లో సాయి ఇంటికి రాగా సాయి బైక్ పైన తన దగ్గర ఉన్న గంజాయి లగేజ్ బ్యాగ్ పెట్టుకొని, ఆశిష్ ఆయిల్ ని స్టీల్ డబ్బా రవీందర్, హరి కి ఇవ్వగా వాళ్ళు రవీందర్ ఆటో లో ఇక్కడికి వచ్చి హైదరాబాద్ కి ఎలా వెళ్ళాలా అని ఆలోచిస్తుండగా పోలీసులు వారినీ పట్టుకున్నారు అని చెప్పగా వీరిని పోలీస్ స్టేషన్ కు తీసుక వచ్చి పిర్యాదు ఇవ్వగా ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తుల వద్ద ఉన్న గంజాయిని తీసుకొని ఆ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ పై కోర్టులో హాజరు పరుస్తున్నారని చెప్పారు.

నేరస్థుల పేర్లు:-

1) కోటగిరి సాయి వినయ్ఏవినయ్ తండ్రి: శ్రీనివాస్ (లేటు) వయస్సు: 25 సంవత్సరాలు, కులం: గౌడ, వృత్తి: జిమ్ ట్రైనర్, ఆర్/ఓ సుధానగర్, హన్మకొండ, ప్రస్తుతం రెడ్డి కాలనీ హన్మకొండ.

2)లావుడియ రవీందర్ తండ్రి: లక్ష్మణ్, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: లంబడ, వృత్తి: ఆటో డ్రైవరు, ఆర్/ఓ అన్నంపల్లి తండా జగ్గన్నపేట, మండలం జిల్లా: ములుగు.

3). గుగులోత్ హరి సింగ్ ఏ హరి, తండ్రి: దస్రు, వయస్సు: 45 సంవత్సరాలు, కులం లంబడ, వృత్తి: ఆటో డ్రైవరు, ఆర్/ఓ అమర్ సింగ్ తండా, మండలం: తొర్రూర్, జిల్లా: మహబూబాబాద్


పరారీలో ఉన్న నేరస్తుల పేర్లు:-

1) హరి, 2) కబీర్ సింగ్,3) రమూర్తి ,4) భూక్యా వినోద్,5) కుశాల్,6) హరీష్,7) జై సింహ

పై నేరస్థుల వద్ద స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:

1)10-కిలోల ఎండు గంజాయి విలువ 5,00,000/- 2) 2-కిలోల హాశీష్ ఆయిల్ విలువ 25,00,000/-,3) 3- సెల్ ఫోన్, 4) 1-రాయల్ ఎన్ఫీల్డ్ మోటర్ సైకిల్,5)1-బజాజ్ ఆటో.

## జై బాపు జై భీమ్ జై సంవిధన్ పాదయాత్ర ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 15:** చేగుంట పట్టణ కేంద్రం లో ఏఐసీసీ,టీపీసీసీ పిలుపుమేరకు,జై బాపు,జై భీమ్.జై సంవిధాన్,పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో అధిష్టానం నియమించిన కోఆర్డినేటర్లు జనగామ మల్లారెడ్డి.మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో చెపట్టిన పాదయాత్ర కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు,ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చేగుంట పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు, దేశం లో మహాత్మ గాంధీ వారసత్వాన్ని ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ దేశ ప్రజలను అవమాన పరిచినట్లే అని అన్నారు,బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య, విలువలను కాలరాస్తూ,రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు, దేశం లో బిజెపి అసమర్థ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈరోజు చేగుంట పట్టణంలో పర్యటించి జై బాపు. జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఇట్టి కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు.నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## పిల్లలను క్షేమంగా తల్లిదండ్రులు వద్దకు చేర్చిన.. తిరుచానూరు పోలీసులు.....



**ప్రజాప్రతినిధి తిరుపతి జిల్లా:**తిరుపతి రూరల్ తిరుచానూరూ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళంకు చెందిన ఐదు మంది పిల్లలు ఆమన్, ఆసిఫ్(అన్న దమ్ములు) వెంకటేష్, వాసు, మిథున్వర్ధన్ (12 నుంచి 15 సంవత్సరాల) కలిసి పాండిచ్చేరి చూడాలని ఆశతో వెళ్లారు. పోలీసుల కథనం మేరకు నిన్నటిది మంగళంకు చెందిన ఐదు మంది పిల్లలు కలిసి పాండిచ్చేరి చూడాలని ఆశతో కలిసి మాట్లాడుకుని ఇంటిలో ఉన్న 3000 రూపాయలు తీసుకొని పాండిచ్చేరి చూడాలని కోరికతో మధ్యాహ్నం 12:00 సమయంలో ట్రైన్లో వెళ్ళి పోయారు, పాండిచ్చేరి చేరుకోగానే అర్ధరాత్రి సమయంలో భయం వేసి నైట్ టైం పడుకోవడానికి దగ్గర్లో ఉన్న లాడ్జి కి వెళ్లారు లాడ్జి సిబ్బందికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడి పోలీసు వారు పూర్తి సమాచారం సేకరించి సులు సమాచారం అందించగా తిరుచానూరు పోలీసులు వెంటనే స్పందించి తల్లిదండ్రులను విచారణ చేపట్టి అక్కడ పోలీసులతో మాట్లాడి పిల్లలను తిరుపతి తీసుకురా వడానికి కృషి చేశారు.అందులో భాగంగా తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు, ఎస్సైలు జగన్నాథం, సాయికుమార్ చౌదరి పోలీస్ సిబ్బంది కలిసి పిల్లలను పాండిచ్చేరి నుంచి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు.

# విద్యుత్ స్తంభాలు తొలగించాకే రోడ్డు విస్తరణ పనులు చేయాలి

**బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామిగౌడ్**



**మన ప్రజాప్రతినిధి మానకొండూర్ తేదీ 15 ఏప్రిల్:**ఇల్లంతకుంట మండల కేంద్రంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించాకే పనులు చేపట్టాలని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బత్తిని స్వామి గౌడ్ మాట్లాడుతూ రోడ్డుపై విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, స్తంభాలు తొలగించకుండానే పనులు చేస్తున్నారని, స్థానిక ప్రజా ప్రతినిధులు, సెస్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు తొలగించాలని డిమాండ్ చేశారు.

# చేగుంట పోలీస్ స్టేషన్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 15:**మెదక్ జిల్లా చేగుంట లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేగుంట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై సిద్దిపేట్ జిల్లా తోగుట మండల్ తుక్కాపూర్ గ్రామంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఎంత డబ్బైనా ఇస్తాము ఎమ్మెల్యేలను కోనమని చెప్పారని మాట్లాడడం జరిగింది, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, పడగొట్టడానికి, కూల్చివేయడానికి ఆయన చేసిన వ్యాఖ్యలు, రాజ్య ద్రోహం కింద వస్తాయి,అత్తన్ని వెంటనే అరెస్ట్ చేయాలని, ఫిర్యాదు చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక యూత్ ఉపాధ్యక్షులు సాయికుమార్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, బాలరెడ్డి,బాస రాజు, సబ్బని శ్రవణ్,

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**మాజీ కార్పొరేటర్ చిత్ర సుబ్రమణ్యం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానందం ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ శివకుమార్ గుండెరాజు**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ ఈస్ట్ నందమూరి నగర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అలగిరి చిత్రా సుబ్రహ్మణ్యం ,కాంగ్రెసు సీనియర్ నాయకులు కల్లెపల్లి సదానందం, మాజీ కార్పొరేటర్ హేమలత శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ శివకుమార్ బస్తివాసులు చికెన్ యాదగిరి,నాగారపు శారద ,ఎండి జావిద్, దామెరసురేష్ , బంగారుగల యాదగిరి, టేకులపల్లి రాజు, జాల బాబు ,గుండెరాజు , టేకులపల్లి రఘు,సుధాకర్ , నాగారపు అనిల్, రాజు, అభి, భాను పాల్గొన్నారు.

# జిల్లాల అభివృద్ధే హైదరాబాద్‌పై ఒత్తిడిని తగ్గించే మార్గం రవి రాజ్ రాథోడ్




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే, రాజధాని హైదరాబాద్‌పై ఉన్న జనాభా మరియు ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది అని నేషనల్ బంజారా మిషన్ ఇండియా నాయకుడు, మెడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. దీంతో తెలంగాణలోని మిగిలిన జిల్లాలు అభివృద్ధి చెందకపోవడంతో, ఉద్యోగాలు, విద్య, వైద్యం వంటి అవసరాల కోసం ప్రజలు హైదరాబాద్‌కే వలస వస్తున్నారు. ఇది నగరంలో ట్రాఫిక్ పెరగడానికి, కాలుష్యం అధికమవడానికి, జీవన నిబిడత ఎక్కువ కావడానికి కారణ మవుతోంది. ఈ నేపథ్యంలో, రవి రాజ్ రాథోడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానిస్తూ ం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పరిశ్రమలు, విద్యాసంస్థలు, వైద్య సదుపాయాలు, ఐటీ హబ్‌లు, మౌలిక వసతులు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. జిల్లాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడితే ప్రజలు తమ స్వస్థలాలలోనే జీవితం సాగించగలుగుతారు. దీంతో హైదరాబాద్‌పై భారం తగ్గిపోతుంది. రాష్ట్రం సమగ్రంగా ఎదగాలంటే ఇది అత్యవసరం, అని ఆయన స్పష్టం చేశారు. అలాగే, అభివృద్ధి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలకే పరిమితం కాకుండా, తెలంగాణ మొత్తం ప్రాంతానికి సమానంగా విస్తరించాలనే దృక్పథంతో ప్రభుత్వం ముందుకు సాగాలని ఆయన సూచించారు.

# చేర్యాల బార్ అసోషియోషన్ ఆద్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**-చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీర మల్లయ్య**



**మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ::**చేర్యాల బార్ అసోషియోషన్ ఆద్వర్యంలో చేర్యాల బార్ అసోషియోషన్ అధ్యక్షులు ఆరెళ్ళ వీర మల్లయ్య ఆద్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను చేర్యాల కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యక్షులు కాటం సురెందర్,ప్రధాన కార్యదర్శి తాటికొండ ప్రణీత్,సహాయ కార్యదర్శి పొన్నం సురేష్,కల్చరల్ సెక్రటరీ అంకని సురేందర్,సీనియర్ న్యాయవాది బూరుగు యాదగిరి గౌడ్,న్యాయ వాదులు పర్వతం రాములు,ఊట్కూరి అమర్ తదితరులు పాల్గొన్నారు.ం

# వరంగల్లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ వాల్ పోస్టర్ ను జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, జిల్లా రైతుబంధు నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మంగోల్ చంటి, మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమల్లో విఫలమైన విషయాన్ని ప్రజలలో తీసుకపోవల్సిన అవసరం ఉన్నదని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోయి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో భ్రష్టు పట్టించింది తెలంగాణ ను కరువు రాష్ట్రంగా అవ్వడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పి సమయం దగ్గరలో ఉన్నది అన్నారు ఈ నెల 27న జరిగే బహిరంగ సభను ప్రతి కార్యకర్త కష్టపడి విజయవంతం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, తాడెం రంజిత కృష్ణమూర్తి,యూత్ ఇన్చార్జి శివ గారిఅంజయ్య,మంచాల కొండయ్య, ఇతర నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు


# చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఏపీ ప్రభుత్వంపై ప్రశంసలు జల్లు....





**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**జిల్లాలో అత్యధికంగా చంద్రగిరి నియోజక వర్గంలోనే అంగన్వాడీ కార్యకర్తల నియామకం శుభ పరిణామం: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గ వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, మినీ కార్యకర్తలు, ఆయా లను మొత్తం 20 మందిని నియమించాం. గత వైసిపి ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేశారు. పిల్లల భవిష్యత్తుతో చెలగాట మాడారు మీరు బాధ్యతాయుతంగా పనిచేయాలి మాతా శిశు మరణాలు లేకుండా చూడాలి అంగన్వాడీ కార్యకర్తలు చిన్న పిల్లలపై ఇంట్లో తల్లి పాత్రను పోషించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి పిల్లల ఆహార నాణ్యతలో రాజీ లేకుండా చూడాలి మంచి పౌష్టిక ఆహారం పిల్లలకు అందించాలి: ఎమ్మెల్యే విమర్శలకు తావు ఇవ్వకుండా మీ ప్రతిభ ను మీ ఉద్యోగ ధర్మంలో చూపించండి: ఎమ్మెల్యే ఎక్కడ లేని విధంగా 20 మంది అంగన్వాడి కార్యకర్తలు నియమిం చినందుకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన అంగన్వాడి కార్యకర్తలు

# టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పై ఎస్పీకి పిర్యాదు చేసిన .. టీటీడీ పాలక మండలి సభ్యులు..



**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**టీటీడీపై ఆసత్య ఆరోపణలు, ఆధ్యాత్మిక క్షేత్రం పై దుష్ప్రచారం చేస్తున్న మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న టీటీడీ పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్, గవ్వల అశోక్, దీపక్ యాదవ్.


# సూరారం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**ప్రజా ప్రతినిధి న్యూస్ 14/ 4/ 2025:**సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో సూరారం గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ శిరీష అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జెండా ఎగంవేసి పూలమాలవేసి నివాళులర్పించారు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలు త్యాగాలను మాట్లాడుతూ శిరీష గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మొగ్ధం పటేల్ ఎస్సీకాలనీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ ధనరాజ్ శ్రీనివాస్ మచ్చేందర్ నాగేష్ నవాజ్ లింగయ్య చంద్రయ్య శ్రీనివాస్ బందయ్య లక్ష్మయ్య తుల్జయ నవీన్ కుమార్ నాగరాజ్ పవన్ అశోక్ మహేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు ప్రసాద్ ప్రతిబు రాజు అంబేద్కర్ యూత్ చిన్న పెద్ద తేడా లేకుండా అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు

# దాసోహం నాగేష్ గారి ప్రథమ వర్ధంతిలో నివాళులు అర్పించిన ముప్పు శ్రీనివాసరెడ్డి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర:**నాగారం మున్సిపల్ పాతబస్తికి చెందిన దాసోహం నగేష్ గారి ప్రథమ వర్ధంతిలో పాల్గొని పూలు వేసి నివాళులు అర్పించిన నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోహం నర్సింగ్ , మాజీ వార్డ్ మెంబర్ ముక్క శ్రీనివాస్ యాదవ్ , మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి రామిరెడ్డి , సతీష్, మనోహర్ పాల్గొనడం జరిగింది


# అంగన్వాడీ పరిధిలో పోషణ పక్వాడ కార్యక్రమం..




**ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం:** ముసలిపేడు అంగన్వాడి సెంటర్ నందు ఈరోజు 15/04/2025 నిర్వహించడం జరిగింది. అందులో గర్భవతులు బాలింతలు స్థానికంగా దొరికే కూరగాయలు ఆకుకూరలు తినడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి అందులోని పోషక విలువల గురించి తెలియజేయడం జరిగింది. మరియు అంగన్వాడీ పరిధిలో ఇచ్చే పాలు గుడ్లు, ఆహారాలలో ఉండే పోషక విలువల గురించి అంగన్వాడీ సూపర్వైజర్ భారతీ తెలియజేయడం జరిగింది అంగనవాడి పరిధిలో ఇచ్చే పోషకాలతో కూడిన ఆహారాన్ని గర్భవతులు బాలింతలు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలి అని ప్రగతి మండల కోఆర్డినేటర్ సుభాష్ చంద్రయ్య తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యకర్త భారతి, మరియు ప్రగతి సంస్థ కార్యకర్త సుమలత, గర్భవతులు బాలింతలు ఆరోగ్య సిబ్బంది అందరూ హాజరవడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు పాల్గొన్న

**ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్**





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర:**మేడ్చల్ నియోజకవర్గ దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం,బోనాల పండుగ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పదంలో తీసుకువెళ్తామని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్లు మాజీ కార్పొరేటర్లు, కురుమ సంఘాల నాయకులు కార్యకర్తలు పట్టణవాసులు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోరుగా మట్టి దందా..

**అనుమతులు లేకుండా తవ్వకాలు..పట్టించుకోని అధికారులు..**
**రూరల్ మండలంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా..**



**సిద్దిపేట రూరల్,మనప్రజాప్రతినిధి:**మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. అనుమతులు లేకుండా మట్టి తవ్వి విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. రైతుల అవసరాల సాకుతో, ప్రైవేటు ప్రభుత్వ భూములను కొల్లగొట్టి తరలించుకుపోతున్నారు. సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామ శివారులో మట్టి దందా రోజుల తరబడి జరుగుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడంతో, మట్టి మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయి. మట్టిని టిప్పర్ లలో ట్రాక్టర్లల్లో ఖాళీ స్థలాలు, లేఅవుట్లు కు తరలిస్తూ ఒక్కొక్క టిప్పర్ కి మూడు నుండి ఐదు వేల వరకు వసూలు చేస్తూ, భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. కాగా మట్టిని తరలించే టిప్పర్ల రాకతో సిద్దిపేట ముస్తాబాద్ రోడ్డుపై వాహనదారులు భయాందోళనకు గురవుతుండగా ఆ టిప్పర్ల రాకతో వచ్చే దుమ్ముతో పంట పొలాలన్నీ దుమ్ము వారిపోతున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మట్టిదంద చేసే అక్రమార్కులపై కొరడా జులిపించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డు ఆఫీసర్ కు సన్మానం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:** పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఉద్యోగ విరమణ పొందిన సత్తుపల్లి యూనిట్ హెూంగార్డు ఆఫీసర్ మిట్టపల్లి వాణిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాల యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హెూంగార్డ్స్ యూనిట్ ఆఫీసర్ ఆర్ ఐ శ్రీ ఎం సురేష్, హెడ్ కానిస్టేబుల్ నవీన్ కుమార్, ఖమ్మం జిల్లా హెూంగార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు ఇ వేంకటేశ్వర్లు, నీరజ, డి .రమేష్ డి.రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాన్ని కూలుస్తామంటే ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ కుమార్ గౌడ్ తోపాటు- మంత్రులు, ఎమ్మెల్యే స్పందించారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ స్పందిస్తూ.. చోటామోటా కాంట్రాక్టర్లు కూల్చితే కూలే ప్రభుత్వం కాదని, ఎమ్మెల్యేల సంపూర్ణ మద్దతు తనకు ఉందని చెప్పారు. చోటామోటా బ్యాచ్‌కి భయపడమని, బీఆర్ఎస్ పదేండ్లు యథేచ్ఛగా దోచుకుందని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ కు అమ్ముడు, కొనుగోలుపై అనుభవం ఉందని, ఎమ్మెల్యేలు సంతలో పశువులు కాదని పీసీసీ చీఫ్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ నేతలకు కనీస గౌరవం లేదని, డబ్బులకు అమ్ముడు పోయే ఎమ్మెల్యేలని బీఆర్ఎస్ అంటోందని, ప్రభుత్వ పెద్దలతో చర్చించి కొత్త ప్రభాకర్ వ్యాఖ్యలపై తగిన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు.

## రాబోయేది బీఆర్ఎస్ 3.ం వెర్షన్ : ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజీ తరువాయి)

అయితే తెలంగాణ జైత్రయాత్ర.. లేకుంటే కేసీఆర్ శవయాత్ర అని దీక్షకు బయలుదేరారన్నారు. కేసీఆర్ పిలుపునిస్తే ఊరూవాడలు కదిలాయన్నారు. స్వరాష్ట్ర ఉద్యమం ప్రతి సందర్భం స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ కోసం 36 పార్టీలను కేసీఆర్ ఒప్పించారని.. మాయావతిని ఒప్పించేందుకు కేసీఆర్ 50 సార్లు వెళ్లి కలిశారన్నారు. యూపీఏ ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని తెలిపారు. మళ్లీ 30 ఏళ్లు అధికారంలోకి రారని కాంగ్రెస్ వాళ్లకు తెలుసని.. అందుకే ఇష్టం వచ్చినట్టు దోచుకుంటున్నారని ఆరోపించారు.ప్రజలు ఒక అవకాశం ఇచ్చారని.. కాంగ్రెస్ వాళు ప్రజలకు సేవ చేసేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో 20 పర్సెంట్ కమీషన్ అని ఢిల్లీలో చెప్పుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం గురించి అలా మాట్లాడుకుంటే బాధగా అనిపించిందన్నారు. 25 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రస్థానం.. తెలంగాణ ప్రజల పోరాట చరిత్ర.. అటుకులు తినైనా బతుకుతాం.. ఆత్మగౌరవం వదులుకోబోమని కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. తర్వాత వచ్చేది బీఆర్ఎస్ 3.O వెర్షన్ అని.. కార్యకర్తలు చెప్పేదే బీఆర్ఎస్ చేస్తుందన్నారు. తెలంగాణ, నిజామాబాద్ అభివృద్ధి కోసం ఆనాడు బాజిరెడ్డి గోవర్ధన్ బీఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. పార్టీ కార్యకర్తలందరికీ అండగా ఉంటానని.. ప్రతి ఊరిలో గులాబీ జెండా ఎగురవేసి వరంగల్ సభకు బయలుదేరాలని కోరారు.

## 15 రోజుల్లోగా నివేదికివ్వాలి

**- సీతారామ సూపర్ ప్యాసేజ్**

**-పిల్లర్ కూలిన ఘటనపై సీఈకి ఈఎన్‌సీ నోటీసులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 15:** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సీమ్‌లో సూపర్ ప్యాసేజ్ పిల్లర్ కూలిన ఘటనపై ఈఎన్‌సీ జనరల్ అనిల్‌కుమార్ సీరియస్ అయ్యారు. కెనాల్ నిర్మాణాలు, నిర్మాణ పటిష్టత తదితర వివరాలతో 15 రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్‌లోని ప్యాకేజీ-4లో భాగంగా సీతారామ కెనాల్ 48.309 కిలోమీటర్ వద్ద నిర్మించిన సూపర్ ప్యాసేజ్ పిల్లర్-1 ఇటీవల క్రితం కూలింది. దీనిపై కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం ఇప్పటికే ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే నష్టం జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని ఎందుకు తీసుకురాలేదని కొత్తగూడెం సీఈకి ఈఎన్‌సీ జనరల్ మంగళవారం నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందిన మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఉన్నతాధికారులనూ ఆయన ఆదేశించారు.

## 38 మంది జిల్లా జడ్జీల బదిలీలు



**హైదరాబాద్, ఏప్రిల్ 15:** రాష్ట్రవ్యాప్తంగా 38మంది జిల్లా, సెషన్స్ జడ్జీలను బదిలీ చేస్తూ మంగళవారం హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) పేరిట ఉత్తర్వులు వెలువడ్డాయి. విధుల్లో ఉన్న జడ్జీలు బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించి రిలీవ్ కావాలని పేర్కొన్నారు. 23లోగా కొత్త పోస్టుల్లో బాధ్యతలను చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే వాదనలు పూర్తిచేసి రిజర్వు చేసిన కేసుల్లో తీర్పు వెలువరించేందుకు అనుమతించారు.

## కులమతాలతో చిచ్చు పెట్టే యత్నాలు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కూటమి నేతలంతా అప్రమత్తంగా ఉండాలని, పాస్టర్ ప్రవీణ్ విషయంలో అన్ని సాక్ష్యాలు చూపించినా ఇంకా బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమాజంలో అశాంతి రేపి అల్లర్లు సృష్టించాలని వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. మనం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు క్లియర్‌గా చెప్పి చేద్దాం. వక్ఫ్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ అంశాల్లో మనం క్లియర్‌గా ఉన్నాం. వక్ఫ్ బిల్లుపై వైసీపీ మూడు రకాలుగా వ్యవహరించింది. ఆ పార్టీ ఎంపీలు లోక్ సభలో వ్యతిరేకిస్తూ రాజ్యసభలో అనుకూలంగా ఓటేశారు. మరోవైపు బయటకు వచ్చి మళ్లీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పాస్టర్ ప్రవీణ్ విషయంలోనూ విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారు. వైసీపీ వైఖరి ఎలా ఉందనేది అందరికీ అర్థం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, కూటమి నేతలు ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. రాజధాని అమరావతిలో అన్ని పనులకు టెండర్లు పిలిచాం. రహదారులు, రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాలు కల్పనకూ టెండర్లు పిలిచాం. భవనాల అన్నింటికీ టెండర్లు ఖరారు చేశాం. వీటన్నింటినీ మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం. అందుకు అనుగుణంగానే ప్రణాళికలు రూపొందించాం. 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఉంటుంది. అమరావతి పనులను మోదీ రీస్టార్ట్ చేస్తారు. మూడేళ్లలో అసెంబ్లీ, హైకోర్ట్, సచివాలయం, అమరావతి పనులు మొత్తం పూర్తి అవ్వాల్సిందే. అసెంబ్లీలో అంతర్గత వసతి మొత్తం ఎలా ఉండాలనే అన్న అంశంపై మంత్రులు చర్చించాలి. ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల పర్యటను వెళ్లినప్పుడు మూడు పార్టీలు నేతలను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలి. సూర్యఘర్‌ను పథకాన్ని ఇంకా వేగంగా అమలు చేయాలి. ప్రభుత్వ భవనాలపైనా సూర్యఘర్ ఫలకాలు అమర్చాలి. రాజకీయంగా మేమంతా ఎక్కడా తప్పు చేయడం లేదు. కానీ అధికారుల అవినీతిపై ఎక్కువగా చర్చ జరుగుతోంది. దీన్ని వారు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో తగిన చర్యలు ఉంటాయి. జిల్లాస్థాయిల్లో రెవెన్యూ అంశాల సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటిలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని తెలిసింది. అందరూ జాగ్రత్తగా పని చేయాలని చంద్రబాబు సూచంచారు.

## రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

బీసీ కుల గణన వంటి అంశాలను మేము పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత దశాబ్దాలుగా ఎందరో గొప్ప నాయకులు సాధించలేనివి. మన ప్రభుత్వం ధైర్యంగా, అందరితో చర్చించి, పారదర్శకంగా ఈ లక్ష్యాలను నెరవేర్చిందని విక్రమార్క గర్వంగా చెప్పారు. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ మొదలైందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించాం. ఇది సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ చేసిన గొప్ప అడుగని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో భూసంస్కరణల వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని, అందుకే దేశంలో సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిందని విక్రమార్క గుర్తు చేశారు. అయితే, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి నిర్ణయాలు గతంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలకు రుచించడం లేదని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయాలు వారి అస్తిత్వానికే సవాల్ విసురుతాయి. అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తూ, ఉన్నది లేనట్టు-, లేనిది ఉన్నట్టు- చిత్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు.కంచ గచ్చిబౌలి వివాదంపై కూడా ఆయన స్పందిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్‌ను ఉపయోగించి అసత్య ప్రచారం చేస్తున్నాయి. వారు ఏనుగులు, పులులు తిరుగుతున్నాయని చెప్పినా, ప్రజలు సత్యాన్ని గుర్తిస్తారని వ్యాఖ్యానించారు.చివరగా, బహుజన వర్గాలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ కుల సర్వే మీ కోసం, మీ హక్కుల కోసం కాంగ్రెస్ చేసింది. మాతో కలిసి నడవండి, బహుజన శక్తిని చాటి చెప్పండని ఆయన కోరారు.


## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి ఛార్జ్‌షీట్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 25న దిల్లీ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనుంది.మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి. హరియాణాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటు-చేసుకోవడం గమనార్హం. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీ-వల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నోటీసులు జారీ చేసింది. తాజాగా దిల్లీ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. తదుపరి విచారణను కొనసాగిస్తున్నట్లు- తెలిపింది. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమనేది చట్టబద్ధమైన పాలన ముసుగులో ప్రభుత్వ ప్రాయోజిత నేరంగా కాంగ్రెస్ పేర్కొంది. తమ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నేతలపై ఛార్జిషీట్ దాఖలు చేయడం.. ప్రధాని, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలు, బెదిరింపులకు పాల్పడటం తప్ప మరొకటి కాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ, నాయకత్వం మౌనంగా ఉండబోవన్న ఆయ న.. 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ అగ్రనేతల పేర్లతో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై ఆ పార్టీ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ స్పందించారు. ప్రతీకారంతో, విపక్ష నేతలను ఉచ్చులో పడేసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని మండి పడ్డారు. కానీ, ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ భయపడదన్నారు.

## మే15 నుంచి26 వరకు సరస్వతీ పుష్కరాలు

**- కాళేశ్వరంలో పుష్కర ఏర్పాట్లు... మొబైల్ యాప్ ప్రారంభం**




**హైదరాబాద్,ఏప్రిల్15:** తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి. పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్, మొబైల్ యాప్, పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పుష్కరాల వేళ భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలకు నిత్యం 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరంలో 17 అడుగుల ఏకశిల రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు- తెలిపారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో టెంట్ సిటీ- నిర్మించనున్నట్లు చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 35 కోట్లు- కేటాయించిందని మంత్రులు పేర్కొన్నారు. తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబ్ జర్నలిస్టుపై ఇసుక మాఫియా దాడి

**ముంబై,ఏప్రిల్15:** యూట్యూబ్ చానెల్ కోసం పని చేస్తున్న ఒక మహిళా జర్నలిస్ట్‌పై మహారాష్ట్ర సముద్ర తీర రత్నగిరి జిల్లాలో ఇసుక మాఫియా దాడి చేసినట్లు పోలీసులు మంగళవారం వెల్లడించారు. ఈ సంఘటన ఆదివారం జరిగిందని అధికారి ఒకరు తెలిపారు. స్వాతిహద్కర్‌గా గుర్తించిన బాధితురాలు చిప్లున్‌లో ఒక నదిలో అక్రమంగా ఇసుక తవ్వకం పని వీడియోల చిత్రీకరణకు వెళ్లినట్లు- ఆయన తెలియజేశారు. 'ఆ ప్రదేశఃలో ఇసుక మాఫియాసభ్యులు కొందరు ఆమెపై దాడి చేశారు. దానితో ఆమెను హుటాహుటిని ఒక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు' అని ఆయన చెప్పారు. స్వాతి హద్కర్ అంతకుముందు చిప్లున్ ప్రాంతంలో అక్రమ ఇసుక తవ్వకం వ్యవహారాల గురించి పలు వార్తా కథనాలు రాశారని ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులపై పోలీసులు చిప్లున్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేశారు. దర్యాప్తు సాగుతోంది. 2023

## ప్రజలకు వాతావరణశాఖ తీపి కబురు

**• ఈ యేడు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్15** :దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది. నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తం దీర్ఘకాల సగటు- వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు- 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది.నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీ-వల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటు-న్నారు.

## ఎపిలో ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

**• 2,260 ప్రత్యేక టీచర్ పోస్టులకు ఉత్తర్వులు**




**అమరావతి,ఏప్రిల్15:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో 2,260 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల పోస్టులను సృష్టిస్తూ, ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదపడనుంది. ఈ ఉత్తర్వుల ప్రకారం, 1136 ఎస్జీటీ- (స్పెషల్ గ్రేడ్ టీ-చర్) పోస్టులు ప్రాథమిక స్థాయిలో భర్తీ చేస్తారు. అలాగే, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను సెకండరీ స్థాయిలో నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయులు ఆటిజం, మానసిక వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు విద్యను బోధించడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ- ద్వారా ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల చేయబడనుంది. ఈ పక్రియ ద్వారా, విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని, అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ నియామక పక్రియలో అభ్యర్థుల విద్యా అర్హతలు, అనుభవం, ప్రత్యేక అవసరాలపై అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా అభివృద్ధికి ఎంతో కీలకం. ఈ ఉపాధ్యాయులు, విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అర్థం చేసుకుని, వారికి అనుకూలమైన పాఠ్యక్రమాలను రూపొందిస్తారు. వారు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంలో, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో, సమాజంలో సమానంగా ఉండేందుకు గల అవసరమైన నైపుణ్యాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడానికి తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయంగా చెప్పవచ్చు. విద్యా రంగంలో సమానత్వాన్ని ప్రోత్సహించడం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం ద్వారా, ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమగ్రతను పెంచాలని ఆశిస్తోంది. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, రాష్ట్రంలో విద్యా